PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

గురువారం 09-04-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 215 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

# విజయన్, మోడీ మంచి మిత్రులు

## రాష్ట్ర యువతను మోసం చేస్తున్న పినరయ్

- కేరళంలో ఇక ఎల్‌డిఎఫ్‌కు కాలం చెల్లింది
- ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి విమర్శలు



కేరళ ప్రజలను పినరయి విజయన్ మోసం చేస్తున్నారని

కేరళ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోమారు విమర్శలు గుప్పించారు. ఈ విషయంలో తాను చర్చకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పినరయి విజయన్.. మోదీ నుంచి సూచనలు తీసుకుంటున్నారు. వారి మధ్య ఒప్పందం ఉంది. కేసుల నుంచి మోదీ ఆయనను రక్షిస్తున్నారు. రాష్ట్రంలో యువతను విజయన్ మోసం చేస్తున్నారు. కేరళ ప్రజల నుంచి నాకు ఫీడ్‌బ్యాక్ వచ్చింది. విజయన్‌కు కేసీఆర్ మంచి మిత్రుడు. కేసీఆర్ పాలన గురించి విజయన్ ప్రస్తావించారని రేవంత్ అన్నారు. కేరళం యువత హార్డ్ వర్కింగ్ పీపుల్ అని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. తాజాగా కేరళం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఎం రేవంత్ అక్కడి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. గల్ఫ్ దేశాల అభివృద్ధిలో కేరళం యువత పాత్ర కీలకమన్నారు. కేరళంలోనే విషాద స్టోరీలకు యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రభుత్వం చరమాంకం పలుకుందన్నారు. యూడీఎఫ్ గవర్నమెంట్ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పినరయి విజయన్ అంటే తనకు గౌరవమని.. కానీ ఆయన ప్రభుత్వం అంటే తనకు నచ్చదన్నారు. ఊమెన్ చాండీ కరుణాకరన్ ఆధ్వర్యంలో కేరళ అభివృద్ధి చెందిందన్నారు. కేరళంకు పినరయి విజయన్, మోడీలు వద్దు. పినరయి విజయన్ జ్యోతి బసు, సోమనాథ్ చటర్జీలను మరచిపోయి చాలా కాలం అయ్యింది. ఎన్డీఏ తరపున పినరయి విజయన్ కేరళంలో పని చేస్తున్నారు. కేరళంలో ప్రతి సమస్యకు కారణం పినరయి విజయన్. గత పదేళ్లుగా పినరయి విజయన్ కాకుండా మరో వామపక్ష నేత లీడర్‌గా లేరు. 2023కు ముందు తెలంగాణను తాను తప్ప ఎవరు నడిపించ లేరు అని పినరయి విజయన్ స్నేహితుడు కేసీఆర్ అనుకున్నారు. కానీ కాంగ్రెస్ వచ్చి తెలంగాణలో అభివృద్ధి చేస్తోంది. కేరళంలో యూడీఎఫ్ వచ్చి పినరయి విజయన్ కోటను బద్దలు కొడుతుంది. మోడీ పినరయి విజయన్ పేరుతో కేరళంలోకి ఎంటర్ అవుతున్నారు. మోడీ, పినరయి విజయన్ ఇద్దరూ బ్రదర్స్. కేరళంలో పినరయి, ఢిల్లీలో మోడీ మంచి మిత్రులని సీఎం రేవంత్ విమర్శలు గుప్పించారు.

## భారత్ ధర్మసత్రం కాదు:

# అమిత్ షా



అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సమయం దగ్గర పడుతుండటంతో ఆయా రాష్ట్రాల్లో ప్రచారం జోరుగా సాగుతోంది. తాజాగా అస్సాంలోని బరాక్ లోయలో జరిగిన ఎన్నికల ప్రచారంలో కేంద్రమంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అక్రమ చొరబాటుదారుల ప్రస్తావన తీసుకొచ్చారు. పశ్చిమ బెంగాల్‌లో అభివృద్ధి జరగాలన్నా, అక్రమ చొరబాటుదారులను తరిమికొట్టాలన్నా అది భాజపా వల్లే సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. భాజపా అధికారంలోకి వస్తేనే ఇవన్నీ జరుగుతాయన్నారు. బరాక్ లోయలో బెంగాలీలు ఎక్కువగా ఉంటారు. దీంతో ఆయన బెంగాల్‌లో అక్రమచొరబాటుదారుల అంశాన్ని పేర్కొనడం గమనార్హం. "పౌరసత్వ సవరణ చట్టం ప్రకారం గూఢచర్యం చేసే వ్యక్తులకు దేశంలో స్థానం లేదని తెలిసే ఆ చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది.

2 లో

## వార్ ఎఫెక్ట్.. 10వేలకు పైగా విమాన సర్వీసులు రద్దు



2 లో

### రేవంత్‌తో చర్చకు దిగే ఉద్దేశం లేదు:

## పినరయి విజయన్

- తలసరి ఆదాయం: కర్ణాటక, తమిళనాడు, కేరళలను అధిగమించి భారత్‌లోనే అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని రేవంత్ పేర్కొన్నారు.
- వృద్ధి రేటు: తెలంగాణ 10.7% వృద్ధిని నమోదు చేసిందని, ఇది జాతీయ సగటు (9.9%) కంటే ఎక్కువని గణాంకాలను ప్రస్తావించారు.

2 లో



## ఏసీబీకి చిక్కిన అగ్రికల్చర్ వర్సిటీ అసోసియేట్ డీన్ గోవర్ధన్




2 లో

### టాస్ ఎవరిది? మ్యాచ్ ఏ టీమ్ గెలుస్తుంది?

## ఈ ప్రకటనలతో జాగ్రత్త: సజ్జనార్



అబద్ధపు హామీలు: "టాస్ ఎవరు గెలుస్తారు?", "మ్యాచ్ ఎవరు గెలుస్తారు?" అని ముందే చెబుతామంటూ అమాయకులను ఆకర్షిస్తారు.

2 లో

## మమ్మల్ని అరెస్టు చేయాల్సిన అవసరం ఏంటి?: హరీశ్‌రావు

- ఎక్కడ జరిగింది?: వికారాబాద్ జిల్లా పరిగి వెళ్తుండగా, నార్సింగి పోలీస్ అకాడమీ కూడలి వద్ద బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.
- ఎవరు అరెస్టయ్యారు?: హరీశ్‌రావుతో పాటు మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు మరియు ఇతర కీలక నాయకులను పోలీసులు అరెస్టు చేసి శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.
- ప్రస్తుత స్థితి: కొద్దిసేపటి తర్వాత పోలీసులు వారిని విడుదల చేశారు.



హైదరాబాద్: ఇండస్ట్రియల్ పార్క్ బాధిత రైతులను కలిసేందుకు పరిగి వెళ్తూ అరెస్టయిన మాజీ మంత్రి హరీశ్‌రావు విడుదలయ్యారు. ఆయనతోపాటు సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు సహా పలువురు బీఆర్ఎస్ నేతలను శంషాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లిన పోలీసులు.. కొద్దిసేపటి తర్వాత విడుదల చేశారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. మళ్లీ గెలుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పగటి కలలు కంటున్నారని విమర్శించారు.

2 లో

## పరీక్షలు రాసి వస్తున్న 'పది' విద్యార్థుల బస్సును ఢీకొన్న లారీ



2 లో

## సోదరుడికి మెసేజ్ చేసి..

### కొండాపూర్‌లో యువకుడి ఆత్మహత్య



2 లో

## అసదుద్దీన్‌కు బహుమతిగా ఇవ్వడానికే మూడు భాగాలుగా జీహెచ్ఎంసీ: రామచందర్‌రావు



2 లో

# సంపాదకీయం

## పంట అమ్మకం దాకా రైతు వెంటే!



భారతదేశంలో రైతు కోసం కనీస మద్దతు ధర (మినిమమ్ సపోర్ట్ ప్రైస్-- ఎమ్ఎస్పీ) ప్రకటించడం కొత్త విషయం కాదు. కానీ రైతు పంటను గిట్టుబాటు ధరకు నిజంగా కొనుగోలు చేయడం మాత్రం ఇప్పటికీ చాలా చోట్ల జరగడం లేదు. అందుకే ఈ రోజు రైతు అడుగుతున్న అసలు ప్రశ్న-- "ప్రభుత్వం ధరను మాత్రమే ప్రకటిస్తుందా? లేక రైతు పంటను నిజంగా కొనుగోలు చేస్తుందా?". ఈ ప్రశ్నకు తెలంగాణ ప్రభుత్వం తన చర్యలతో సమాధానం చెబుతున్నది. రైతు భరోసా, రుణమాఫీ, పంట నష్టం సహాయం, పంట బీమా, సన్న రకపు ధాన్యానికి బోనస్, మొక్కజొన్న-- జొన్నలకు ఎమ్ఎస్పీ కొనుగోళ్లు, మార్క్‌ఫెడ్ ద్వారా మార్కెటింగ్ భరోసా... ఇవన్నీ కలిపి చూస్తే తెలంగాణలో ప్రస్తుతం ఉన్నది కేవలం వ్యవసాయంపై మాట్లాడే ప్రభుత్వం కాదు-- రైతు పక్షాన నిలబడి, రైతు జీవితాన్ని సంపూర్ణంగా అర్థం చేసుకున్న ప్రభుత్వం అన్నది స్పష్టమవుతున్నది.

భారతదేశంలో వ్యవసాయంపై చర్చ జరిగేటప్పుడు చాలా సందర్భాల్లో మనం ఉత్పత్తి గురించే ఎక్కువగా మాట్లాడుతుంటాం. దిగుబడులు ఎలా పెంచాలి, మెరుగైన విత్తనాలు ఎలా అందించాలి, సాగునీరు ఎలా కల్పించాలి, యాంత్రీకరణ ఎలా తీసుకురావాలి... ఇవన్నీ అవసరమైన అంశాలే. కానీ రైతు జీవితాన్ని దగ్గరగా గమనించిన నాకు ఒక విషయం స్పష్టంగా తెలుసు-- రైతు అసలు సమస్య పంట పండించడం కాదు, పండించిన పంటను గిట్టుబాటు ధరకు అమ్ముకోవడమే.

ఒక రైతు విత్తనం వేస్తాడు. ఎరువు వేస్తాడు. కూలి ఖర్చు పెడతాడు. ప్రకృతి విపత్తులను, తెగుళ్లను, మార్కెట్ అనిశ్చితిని ఎదుర్కొంటాడు. కానీ చివరికి తన పంటను మార్కెట్‌కు తీసుకెళ్లినప్పుడు సరైన ధర రాకపోతే, అతని కష్టం అంతా విలువ కోల్పోయినట్టే! అందుకే రైతు సంక్షేమం అంటే కేవలం పంట పండించే దశలో సాయం కాదు, పంట అమ్ముకునే దశలో కూడా ప్రభుత్వం రైతు పక్కన నిలవాలి. ఇదే తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ దృక్పథం.

దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అనేక పంటలకు కనీస మద్దతు ధర ప్రకటిస్తోంది. కనీస మద్దతు ధర ప్రకటించడం తప్పు కాదు. కానీ రైతు అడిగే అసలు ప్రశ్న ఏమిటంటే-- "ప్రకటించిన మద్దతు ధర రైతు చేతికి నిజంగా చేరుతోందా?" అన్నది. మద్దతు ధర కాగితాలపై ఉండొచ్చు. ప్రకటనల్లో ఉండొచ్చు. కానీ రైతు మార్కెట్ యార్డుకు వెళ్లినప్పుడు, అక్కడ వ్యాపారి తక్కువ ధర చెబితే, ప్రభుత్వ కొనుగోలు లేకపోతే ఆ కనీస మద్దతు ధర ఉపయోగం రైతుకు ఉండదు. అందుకే-- కనీస మద్దతు ధర అంటే కేవలం ప్రకటన కాదు, రైతు చేతికి అందే హామీ కావాలి.

ఈ విషయంలో తెలంగాణ రాష్ట్రం ఒక స్పష్టమైన మార్గాన్ని చూపుతోంది. ఈ రోజు దేశంలో చాలా రాష్ట్రాలు కనీస మద్దతు ధర గురించి మాట్లాడుతున్నాయి. కానీ తెలంగాణ మాత్రం కనీస మద్దతు ధరను రైతు జీవితంలో అమలయ్యే విధానంగా మార్చుతోంది. కేంద్ర ప్రభుత్వం్రాతీఅఎవ ాాబజూజూశీతీ ాఎష్ట్రవఎవ (్రూూ) కింద ప్రధానంగా పప్పుధాన్యాలు, నూనెగింజలు వంటి కొన్ని పంటలకు మాత్రమే పరిమిత మద్దతు ఇస్తోంది. అంతేగాక, రాష్ట్రం మొత్తం ఉత్పత్తిలో కూడా కేవలం 25శాతం వరకు మాత్రమే కొనుగోలు చేసే పరిమితి ఉంది. అంటే కనీస మద్దతు ధర ప్రకటించినా, రైతులందరికీ పూర్తి రక్షణ ఉండదు. ఇక్కడే తెలంగాణ భిన్నంగా ఆలోచిస్తోంది. రైతు కోసం ధర ప్రకటించడం కాదు, రైతు పంటను కొనుగోలు చేయడం ముఖ్యం అని తెలంగాణ నిరూపిస్తోంది.

తెలంగాణ ప్రభుత్వం రైతులకు కేవలం కనీస మద్దతు ధర మాత్రమే కాకుండా, సన్న రకపు ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తూ గత రెండు సంవత్సరాలుగా అమలు చేస్తోంది. ఇది రైతుకు నేరుగా అదనపు ఆదాయం. దిగుబడిని బట్టి ఎకరాకు రూ.20,000 నుంచి రూ.25,000 వరకు అదనపు లాభం రైతులకు లభిస్తోంది. ఇది ఒక ముఖ్యమైన అంశం, ఎందుకంటే వ్యవసాయ విధానం కేవలం "ఎంత పండింది?" అన్నదానికే పరిమితం కాకూడదు. "రైతు చేతిలో ఎంత మిగిలింది?" అన్నదే అసలు ప్రశ్న. ఈ ప్రశ్నకు తెలంగాణ ప్రభుత్వం ఆచరణలో సమాధానం చెబుతోంది.

గత రెండు సంవత్సరాల్లో తెలంగాణ ప్రభుత్వం మొక్కజొన్న, జొన్న వంటి పంటలకూ కనీస మద్దతు ధర ఆధారంగా కొనుగోళ్లు చేపట్టడం ద్వారా రైతుల్లో విశ్వాసాన్ని పెంచింది. ఇది చిన్న విషయం కాదు. ఎందుకంటే దేశవ్యాప్తంగా కనీస మద్దతు ధర గురించి మాట్లాడినా, రైతు చేతికి నిజంగా మద్దతు ధర అందేలా, ప్రభుత్వ కొనుగోలు ద్వారా భరోసా కల్పిస్తున్న రాష్ట్రాలు చాలా అరుదు. తెలంగాణ మాత్రం స్పష్టంగా చెబుతోంది-- "రైతు పంట ఏదైనా కావచ్చు, రైతు నష్టపోకుండా చూడటం ప్రభుత్వ బాధ్యత".

తెలంగాణలో ఈ కొనుగోలు వ్యవస్థను సమర్థంగా అమలు చేస్తున్న నోడల్ ఏజెన్సీ మార్క్‌ఫెడ్ (పీూ=ఖఖీజుణ). రైతు పంటకు మార్కెట్‌లో ధర పడిపోతే, ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కనీస మద్దతు ధర ఆధారంగా కొనుగోలు చేస్తోంది. 2023--24 నుంచి 21 మార్చి 2026 వరకు మార్క్‌ఫెడ్ ద్వారా 2,96,424 మంది రైతులు లబ్ధి పొందగా, 7,94,716 మెట్రిక్ టన్నుల వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లు జరిగాయి. మొత్తం కొనుగోళ్ల విలువ రూ.2,655 కోట్లు. ఇందులో 2023--24లో జొన్న కొనుగోలు 93,900 మెట్రిక్ టన్నులు,

2024--25లో జొన్న కొనుగోలు 1,54,281 మెట్రిక్ టన్నులు, 2025--26లో మొక్కజొన్న కొనుగోలు 3,76,167 మెట్రిక్ టన్నులు కాగా, మొక్కజొన్న కొనుగోలు విలువ రూ.902.80 కోట్లు. ఈ గణాంకాలు ఒక విషయాన్ని స్పష్టంగా చెబుతున్నాయి-- తెలంగాణలో కనీస మద్దతు ధర కేవలం పత్రికా ప్రకటన కాదు, రైతు జీవితంలో అమలు అవుతున్న వాస్తవం.

తెలంగాణ ప్రభుత్వం రైతు కోసం తీసుకుంటున్న చర్యలు కేవలం మార్కెటింగ్‌కే పరిమితం కావు. రైతు జీవితంలోని ప్రతి దశలో ప్రభుత్వం అండగా నిలవాలి అనే ఉద్దేశంతో సమగ్ర చర్యలు తీసుకుంటోంది. రైతు భరోసా కింద ఎకరాకు సీజన్‌కు రూ.6,000, గతంలో ఉన్న రైతుబంధుతో పోలిస్తే ఎకరాకు రూ.1,000 పెంపు, అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రూ.2 లక్షల లోపు రుణమాఫీ, పంట నష్టం సమయంలో ఎకరాకు రూ.10,000 ఆర్థిక సహాయం, ఈ సంవత్సరం నుంచి పంట బీమా-- ఇవన్నీ కలిపి చూస్తే రైతు సంక్షేమాన్ని తెలంగాణ ప్రభుత్వం పూర్తి చక్రంగా చూస్తోందని స్పష్టమవుతుంది.

ప్రభుత్వాన్ని రైతు పెద్దగా ఏమీ అడగడు. తన శ్రమ వృథా కాకూడదని మాత్రమే కోరుకుంటాడు. పంటకు గిట్టుబాటు ధర రావాలని మాత్రమే ఆశిస్తాడు. నష్టానికి అండగా ప్రభుత్వం ఉండాలని మాత్రమే ఎదురుచూస్తాడు. తెలంగాణ ప్రభుత్వం ఈ మూడు స్థాయిల్లోనూ-- సాగు ముందు, సాగు సమయంలో, అమ్మకం తర్వాత-- రైతు వెంటే నిలుస్తోంది. అందుకే ఇది కేవలం పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం కాదు; రైతు గుండె చప్పుడు వినగల ప్రభుత్వం. కనీస మద్దతు ధరను కాగితాలపై కాకుండా రైతు చేతిలో కనిపించేలా చేయడం, ఆదాయాన్ని పెంచేలా బోనస్ ఇవ్వడం, మార్కెటింగ్‌కు భరోసా కల్పించడం-- ఇవన్నీ కలిపి తెలంగాణను నిజమైన రైతు కేంద్రక పాలనా నమూనాగా నిలబెడుతున్నాయి.

## పరీక్షలు రాసి వస్తున్న 'పది' విద్యార్థుల బస్సును ఢీకొన్న లారీ

మొదటి పేజీ తరువాయి

ఖమ్మం: పదో తరగతి పరీక్షలు రాసి వస్తున్న విద్యార్థుల బస్సును లారీ ఢీకొట్టింది. ఈ ఘటన ఖమ్మం గ్రామీణ మండలం సత్యనారాయణపురంలో చోటుచేసుకుంది. అరెంపుల మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు.. సత్యనారాయణపురంలో పదో తరగతి పరీక్షలు రాసి బస్సులో బయలుదేరారు. బస్సును లారీ ఢీకొట్టడంతో పలువురు విద్యార్థులకు గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో బస్సులో 30 మంది ఉన్నారు. గాయపడిన విద్యార్థులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఒక ఉపాధ్యాయురాలు కూడా ఉన్నట్లు సమాచారం.

## ఏసీబీకి చిక్కిన అగ్రికల్చర్ వర్సిటీ అసోసియేట్ డీన్ గోవర్ధన్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ఆచార్య జయశంకర్ అగ్రికల్చర్ వర్సిటీ అసోసియేట్ డీన్ గోవర్ధన్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. ఒక విత్తన కంపెనీ నుంచి రూ.లక్ష లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు. ఈ క్రమంలో రాజేంద్రనగర్‌లోని అగ్రికల్చర్ కళాశాలతో పాటు, ఎల్బీనగర్‌లోని గోవర్ధన్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు.

## భారత్ ధర్మసత్రం కాదు: అమిత్ షా

మొదటి పేజీ తరువాయి

రెడ్ కార్పెట్ వేసి మరీ అక్రమ చొరబాటుదారులకు ప్రవేశం కల్పిస్తోంది. భారత్ ధర్మసత్రం కాదు. అక్రమ చొరబాటుదారులకు ఇక్కడ స్థానం లేదు. ఒక్కసారి భాజపా అధికారంలోకి రాగానే రాష్ట్రంలో మార్పు మొదలవుతుంది. బెంగాల్‌లో ఉన్న చొరబాటుదారులను తిరిగి వారి దేశాలకు వెళ్లగొడతాం" అని అమిత్ షా పేర్కొన్నారు.

బెంగాల్‌పై కన్నేస్తే.. పాక్‌కు రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ వార్నింగ్

"కాంగ్రెస్ నేతలకు అసలు ప్రజల కష్టాలు తెలుసుకోవాలనే ఉద్దేశం ఉండదు. నిరసనకారులను మెచ్చుకుంటూ రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేశారు. దీంతో ఆ పార్టీ ఏ స్థాయిలో ఉందో తెలుసుకోవచ్చు" అని పేర్కొన్నారు.

## వార్ ఎఫెక్ట్.. 10వేలకు పైగా విమాన సర్వీసులు రద్దు

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్ నుంచి ఆ ప్రాంతానికి వెళ్లే విమాన సర్వీసులను దేశీయ విమానయాన సంస్థలు రద్దు చేస్తున్నాయి . యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు 10 వేలకు పైగా విమాన సర్వీసులు రద్దయినట్లు పౌరవిమానయాన శాఖ వెల్లడించింది. పశ్చిమాసియాకు భారత్ నుంచి రోజుకు 300 నుంచి 350 వరకు విమాన సర్వీసులు నడుస్తుంటాయి. ఘర్షణల కారణంగా ఆ సంఖ్య 80-90కి పడిపోయిందని పేర్కొంది.మరోవైపు.. సుదూర విమాన ప్రయాణాలకు సంబంధించి పైలట్ల 'ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్'ను డీజీసీఏ తాత్కాలికంగా సడలించింది. విమాన కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూసుకునేందుకే ఈ నిర్ణయమని మంత్రిత్వ శాఖ వెల్లడించింది.


## బెంగాల్‌పై కన్నేస్తే.. పాక్‌కు రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ వార్నింగ్



పాకిస్థాన్‌కు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బెంగాల్‌పై కన్నేస్తే ఈసారి పాక్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియాలంటూ హెచ్చరికలు చేశారు. భవిష్యత్తులో భారత్ ఏమైనా దాడులకు పాల్పడితే.. కోల్‌కతానూ లక్ష్యంగా చేసుకుంటామని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల కవ్వింపులకు పాల్పడ్డారు. ఈ వ్యాఖ్యల పైనే తాజాగా రాజ్‌నాథ్ ఘాటుగా స్పందించారు.

ఓ వార్తా సంస్థతో ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యల వల్లనే 55 ఏళ్ల క్రితం పాక్ రెండుగా విడిపోయిన విషయాన్ని గుర్తుచేశారు. 1971లో జరిగిన యుద్ధంలో పాకిస్థాన్ నుంచి విడిపోయి బంగ్లాదేశ్ స్వతంత్రదేశంగా ఏర్పడింది. నాడు బంగ్లా విముక్తి పోరాటానికి భారత సైన్యం అండగా నిలిచింది. ఉద్రిక్తతలను పెంచే ప్రకటనలు చేయవద్దని ఇస్లామాబాద్‌ను ఆయన హెచ్చరించారు. వారు బెంగాల్‌పై కన్నేస్తే.. ఈసారి పాక్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియాలి అని వ్యాఖ్యానించారు.

## జాబిల్లి కాదు.. మన వసుంధరే..



ఆర్టెమిస్-2 మిషన్‌లో భాగంగా చంద్రుని చుట్టూ ప్రదక్షిణ చేసిన వ్యోమగాములు.. తిరిగి భూమి వైపు తమ ప్రయాణం మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే చంద్రుని అవతలి వైపు నుంచి వ్యోమగాములు తీసిన భూమి ఫొటోను నాసా విడుదల చేసింది. తిరుగు ప్రయాణంలో ఈ మిషన్ కమాండర్ రీడ్ వైస్‌మాన్ ఈ ఫొటో తీసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని అమెరికా అధ్యక్ష కార్యాలయం వైట్‌హౌస్ సైతం సోషల్ మీడియాలో షేర్ చేసింది. "జాబిల్లి అవతలి వైపు నుంచి తీసిన మొదటి భూమి ఫొటో ఇది" అని పేర్కొంది.ఆర్టెమిస్-2 యాత్రలో ముగ్గురు అమెరికన్లు, ఒక కెనడావాసి భాగస్వాములయ్యారు. వీళ్లంతా చందమామపై కాలు మోపకుండా.. సుదూరం నుంచే జాబిల్లిని చుట్టి వస్తున్నారు. జాబిల్లి యాత్రకు నిర్దేశించిన రాకెట్, వ్యోమనౌకలోని కీలక వ్యవస్థల పనితీరును పరిశీలించడమే ఈ మిషన్ ఉద్దేశం.

## రేవంత్‌తో చర్చకు దిగే ఉద్దేశం లేదు: పినరయి విజయన్

మొదటి పేజీ తరువాయి

తిరువనంతపురం: తనతో చర్చకు రావాలన్న సీఎం రేవంత్‌రెడ్డి సవాల్‌పై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ స్పందించారు. ఆయనతో చర్చకు దిగే ఉద్దేశం తనకు లేదన్నారు. రేవంత్‌తో చర్చకు దిగేందుకు తెలంగాణలో పార్టీలు ఉన్నాయని, ఆయన ప్రభుత్వ పనితీరుపై అక్కడి ప్రజలే తీర్పునివ్వాలని వ్యాఖ్యానించారు.

నీతి ఆయోగ్ 2023-24 సుస్థిరాభివృద్ధి లక్ష్యాల (ఎస్డీజీ) సూచీలో కేరళ తొలి స్థానంలో ఉందని పినరయి విజయన్ అంటున్నారని, ఇది కేరళలో ఏడు దశాబ్దాల ప్రభుత్వాలన్నింటి కృషి అని సోమవారం సీఎం రేవంత్ పేర్కొన్న సంగతి తెలిసిందే. అందులో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూడా ఉందని గుర్తించాలన్నారు. అందరి కష్టాన్నీ సొంత ఖాతాలో వేసుకోవడం సరికాదని హితవు పలికారు. ఈ అంశంపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నానని, చర్చకు రావాలని పినరయి విజయన్‌కు సవాల్ విసిరారు.

మీ హయాంలో ఏం చేశారో చూపించండి: రేవంత్‌రెడ్డి

తెలంగాణ ప్రభుత్వ పనితీరును విమర్శిస్తూ కేరళ సీఎం పినరయి విజయన్ రాసిన లేఖపై సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి స్పందించారు. కేరళ ప్రభుత్వ పనితీరుపై తన విమర్శలను ఎంతో గౌరవప్రదంగా, హుందాగా వ్యక్తం చేశానని అన్నారు. విజయన్ మాత్రం తక్కువ స్థాయి భాషను ఉపయోగించాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. " మీ అసహనపూరిత వ్యాఖ్యలకు నేను అదే రీతిలో స్పందించను. మీరు నా రాష్ట్రానికి వచ్చినప్పుడు, ఒక అతిథికి చేయాల్సిన అన్ని మర్యాదలు చేస్తానని మాట ఇస్తున్నా. ప్రస్తుత తెలంగాణ పరిస్థితికి మీరు నీతి ఆయోగ్ ఎస్డీజీ ఇండెక్స్ 2023-24ని ప్రామాణికంగా చూపిస్తున్నారు. ఆ సూచీ డిసెంబర్ 2023తో ముగిసిన బీఆర్ఎస్ పదేళ్ల దుష్పరిపాలనను ప్రతిబింబిస్తుంది. మా ప్రభుత్వం 28 నెలలు పూర్తి చేసుకుంది. 2024-25లో తెలంగాణ జీఎస్డీపీ రూ.16.12 లక్షల కోట్లుగా ఉండి.. 10.7 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇది జాతీయ సగటు 9.9 శాతం కంటే ఎక్కువ. కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, కేరళలను అధిగమించి భారత్‌లోనే అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కేరళ ప్రజలకు మీ హయాంలో ఏం జరిగిందో చూపించండి" అని ఎక్స్‌లో పేర్కొన్నారు.

## మమ్మల్ని అరెస్టు చేయాల్సిన అవసరం ఏంటి?: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

"కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా కూడా రాదు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్‌కు వచ్చేది సింగిల్ డిజిట్ మాత్రమే. రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యింది. ప్రతిపక్షాలు కనీసం ప్రశ్నించవద్దని, ధర్నాలకు పోవద్దని అంటున్నారు. ప్రశ్నిస్తే కేసులు, విచారణలు, విజిలెన్స్ కేసులు అంటున్నారు. మమ్మల్ని అరెస్టు చేయాల్సిన అవసరం ఏమొచ్చింది?" అని హరీశ్‌రావు మండిపడ్డారు. వికారాబాద్ జిల్లా పరిగి వెళ్తుండగా నార్సింగి పోలీస్ అకాడమీ కూడలి వద్ద బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.

## టాస్ ఎవరిది? మ్యాచ్ ఏ టీమ్ గెలుస్తుంది? ఈ ప్రకటనలతో జాగ్రత్త: సజ్జనార్

మొదటి పేజీ తరువాయి

ఐపీఎల్ క్రికెట్ ఫీవర్‌ని ఆసరాగా చేసుకొని కొందరు వ్యక్తులు చేస్తోన్న మోసపూరిత ప్రకటనలపై పోలీసులు అప్రమత్తమయ్యారు. కేవలం డబ్బు కోసం కొందరు ఇన్‌ఫ్లూయెన్సర్లు అసత్య ప్రచారాలు చేస్తూ సామాన్యుల్ని తప్పుదోవపట్టిస్తున్నారని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. టాస్ ఎవరిది? మ్యాచ్ ఏ టీమ్ గెలుస్తుంది? అని ముందే చెబుతామంటూ అమాయకుల్ని తమ ఛానెల్స్‌లో సబ్‌స్క్రైబ్ చేయించుకొని నిలువునా ముంచే బెట్టింగ్ ఊబిలోకి లాగుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి నకిలీ ప్రిడిక్షన్ ఛానళ్లలో చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దని, కష్టార్జితాన్ని పోగొట్టుకోవద్దని ఈ సందర్భంగా సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. ఈ తరహా ప్రమోషన్ల విషయంలో హైదరాబాద్ సైబర్ క్రైం విభాగం కఠినంగా వ్యవహరిస్తోందని తెలిపారు. గత నెల రోజుల వ్యవధిలో 494 పెయిడ్ ప్రకటనలు, వాటిని ప్రచారం చేస్తున్న 129 సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ని బ్లాక్ చేయించినట్లు వెల్లడించారు. ఈ నిఘా నిరంతరం కొనసాగుతుందని, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని సజ్జనార్ హెచ్చరించారు. ఇలాంటి మోసపూరిత యాడ్స్ మీ దృష్టికి వచ్చినా, లేదా మీరు మోసపోయినా వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని లేదా http://cybercrime.gov.in వెబ్‌సైట్‌లోనూ ఫిర్యాదు చేయొచ్చన్నారు.

## అసదుద్దీన్‌కు బహుమతిగా ఇవ్వడానికే మూడు భాగాలుగా జీహెచ్ఎంసీ: రామచందర్‌రావు

మొదటి పేజీ తరువాయి

రాజేంద్రనగర్ (హైదరాబాద్): మేయర్ పదవిని అసదుద్దీన్‌కు బహుమతిగా ఇవ్వడానికే జీహెచ్ఎంసీని మూడు ముక్కలుగా విభజించారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. సోమవారం రాత్రి హైదరాబాద్ అత్తాపూర్ సర్కిల్ ఉప్పర్‌పల్లికి చెందిన పలువురు యువకులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. మజ్లిస్‌కు అనుకూలంగా జీహెచ్ఎంసీని ఏర్పాటు చేశారన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మజ్లిస్‌ను అడ్డుకొనే సత్తా భాజపాకు మాత్రమే ఉందని పేర్కొన్నారు. ఒకప్పుడు ఒకటి రెండు సీట్లకు పరిమితమైన కమలం పార్టీ ప్రస్తుతం 20 రాష్ట్రాల్లో అధికారంలో ఉందన్నారు. భవిష్యత్తులో తెలంగాణలోనూ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన యువకులకు కండువాలు కప్పి ఆహ్వానించారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రూరల్ జిల్లా అధ్యక్షుడు పి.రాజ్‌భూపాల్‌గౌడ్, టి.శ్రీనివాస్‌రెడ్డి, వై.శ్రీధర్, బి.బాల్‌రెడ్డి, ఎన్.మల్లారెడ్డి, ఎస్.విజయ్‌కుమార్, ఎస్.వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సోదరుడికి మెసేజ్ చేసి..

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్: నగరంలోని గచ్చిబౌలి పీఎస్ పరిధిలో యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. కొండాపూర్‌లోని మైహోం మంగళలో ఉంటున్న వెంకటకృష్ణసాయి (30).. తన ప్లాట్‌లో గొంతు కోసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆత్మహత్య చేసుకుంటున్నట్లు అంతకుముందు సోదరుడికి మెసేజ్ చేశాడు. అతడు వచ్చి తలుపులు తెరిచి చూసేలోపు కృష్ణసాయి చనిపోయి ఉన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# వేసవి సెలవుల్లో పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

- సోషల్ మీడియా, స్మార్ట్ ఫోన్ ల వినియోగానికి దూరంగా ఉంచండి
- పిల్లలు డిజిటల్ మాయాజాలంలో చిక్కుకుంటున్నారు.దీంతో ఒంటరితనానికి గురవుతున్నారు.
- హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ సజ్జనార్ హెచ్చరిక



మే కార్తి దినపత్రిక సిద్దిపేట జిల్లా బ్యూరో ఇంచార్జ్ తాళ్ల రవీందర్ రెడ్డి ఏప్రిల్ 08

వేసవి సెలవుల వేళ తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని హైదరాబా ద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సూచించారు. సోషల్ మీడియా, స్మార్ట్ ఫోన్ల వినియోగం మితిమీరితే అది పిల్లల భవిష్యత్తుకు ముప్పుగా మారుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఒకప్పుడు వేసవి సెలవులంటే అమ్మమ్మ ఊరి జ్ఞాపకాలు, పచ్చని చెరువు గట్లు, మైదానాల్లో ఆటపాటల కోలాహలం ఉండేవని, నేడు బాల్యం కేవలం ఐదు అంగుళాల స్మార్ట్ ఫోన్ తెరకే పరిమితమైపోవడం ఆందోళనకరమని అన్నారు. తల్లిదండ్రులు తమ పనుల్లో నిమగ్నమై పిల్లలకు సమయాన్ని కేటాయించలేకపోవడం వల్లే వారు డిజిటల్ మాయాజాలంలో చిక్కుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల పిల్లలు తీవ్రమైన ఒంటరితనానికి గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలు సోషల్ మీడియాలో అపరిచితుల ఉచ్చులో పడే ప్రమా దం ఉందని కూడా ఆయన హెచ్చరించారు. రీల్స్ వంటి వ్యసనాలకు బానిసలై నిద్రాహారాలు మాని ఆరోగ్యాన్ని, ఉజ్వల భవిష్యత్తును పాడుచేసుకుంటు న్నారని ఆయన చెప్పారు. చిన్నపాటి మందలింపులకే మనస్తాపం చెంది ఇల్లు వదిలి వెళ్లిపోతున్న సంఘటనలు ఇటీవల నగరంలో తరచు వెలుగులోకి వస్తున్నాయని, ఇవి ఆయా కుటుంబాల్లో తీరని మనోవేదనను మిగిలిస్తున్నా యని అన్నారు.ఈ వేసవిసెలవుల్లో పిల్లలకు ఖరీదైన గ్యాడ్జెట్ల కంటే మీ సమయాన్ని కానుకగా ఇవ్వాలని తల్లిదండ్రులకు సూచించారు. ముఖ్యంగా పరీక్షల ఫ లితాలు వచ్చే సమయంలో వారికి కొండంత భరోసానిస్తూ, ప్రతి కదలికను గమనిస్తూ సరైన దిశానిర్దేశం చేయాలని కోరారు. తల్లిదండ్రుల అప్రమత్తతే బిడ్డల బంగారు భవిష్యత్తుకు శ్రీరామరక్ష అని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు

- మహిళల అభివృద్ధికి పథకాలు అమలు
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సురక్షిత మాతృ దినోత్సవం, అంగన్వాడీలకు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్





మేకార్తి దినపత్రిక,ఏప్రిల్ 08 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

మహిళల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 6 నుంచి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య అవగాహన వారోత్సవాల సందర్భంగా బుధవారం సురక్షిత మాతృత్వ దినోత్సవం కార్యక్రమం, జిల్లా సంక్షేమ శాఖ ఆద్వర్యంలో అంగన్వాడీలకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. జిల్లాలోని 552 మంది అంగన్వాడీ కేంద్రాల బాధ్యులకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. జిల్లా సంక్షేమశాఖ, వైద్య ఆరోగ్య శాఖ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్నపిల్లలకు మెరుగైన సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. ప్రసవానంతర తల్లులకు కూడా ఆరు నెలలపాటు పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజుల కార్యాచరణ వివిధ శాఖలకు అప్పగించారని దీనిలో భాగంగా ఇప్పటివరకు అమలవుతున్న ప్రభుత్వ పథకాల వివరాలు ప్రజలకు తెలియజేయడం, అలాగే భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులపై ఒక నివేదిక సిద్ధం చేయడం జరుగుతుందని వివరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు రాష్ట్రంలో విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు.జిల్లాలోని అన్ని గ్రామాలు రెండు మున్సిపాలిటీల పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు పగడ్బందీగా అమలు చేస్తున్నారని స్పష్టం చేశారు. స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని ఎవరైనా అటువంటి చర్యలు పాల్పడితే కఠిన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని హెచ్చరించారు. గర్భిణులు బాలింతలు తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలని, పోషకాహారం తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యం అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని వెల్లడించారు ఇందులో భాగంగా త్వరలో అధునాతన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని వివరించారు. అన్ని హాస్టళ్లలో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, డైట్ చార్జీలు 40 శాతం పెంచామని, కాస్మోటిక్ ఛార్జీలు 200 శాతం పెంచామని తెలిపారు. అంగన్వాడీలకు ప్రతి ఇంటితో అనుబంధం ఉంటుందని స్పష్టం చేశారు. అంగన్వాడి కేంద్రాలకు నూతన భవనాలు వివోఏ భవనాలు జిల్లాలో నిర్మిస్తున్నామని తెలిపారు.మహిళల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కింద వివిధ పథకాలు అమలు చేస్తుందని వివరించారు.మహిళలకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు పదివేల కోట్ల రూపాయల విలువైన ఉచిత బస్సు ప్రయాణాలు చేశారని గుర్తు చేశారు. 60 ఏళ్ల వయసు దాటిన మహిళలందరికీ మహిళా సంఘాల్లో సభ్యత్వం కల్పిస్తుందని వివరించారు. అలాగే మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశామని గుర్తు చేశారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు రుణమాఫీ, నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని, నూతన కుటుంబ సభ్యుల వివరాలు రేషన్ కార్డులో నమోదు చేస్తున్నామని తెలిపారు. సన్న బియ్యం పథకానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రతి ఏడాది 14,650 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని వెల్లడించారు.ఇందిరమ్మ ఇల్లు పేద సొంతింటి కల నిజం చేయడమే కాకుండా వివిధ వృత్తుల వారికి ఎందరికో ఉపాధిని కల్పిస్తుందని పేర్కొన్నారు. త్వరలో నూతన పెన్షన్ లు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనుందని చెప్పారు. కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. 99 రోజుల కార్యాచరణలో భాగంగా వివిధ శాఖలకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ నిర్ణయించిందని తెలిపారు. ఇందులో భాగంగా వైద్యారోగ్య శాఖ ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తుందని వివరించారు. గర్భిణుల వివరాలు ఆసుపత్రుల్లో నమోదు కావాలని వారికి ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయించాలని సూచించారు. అంగన్వాడీలు ఆశా కార్యకర్తలు సమన్వయంతో మహిళలకు సేవలు అందించాలని, పోషకాహారం పక్కాగా పంపిణీ చేయాలని సూచించారు. పోషకాహారం పై మహిళలకు, గర్భిణులకు, బాలింతలకు అవగాహన కల్పిస్తూనే అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశా కార్యకర్తలు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం ద్వారా అందిస్తున్న మందులను మహిళలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆదేశించారు. పిల్లలకు బాలింతలు తల్లిపాలు ఇచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ ఫోన్లో అంగన్వాడి కేంద్రాల వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. లింగ నిర్ధారణ చేసే ఆసుపత్రిలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాలలతో సమానంగా బాలికల జననాలు నమోదు అయ్యేలా సహకరించాలని పిలుపు నిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు విజయవంతమైన అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపా రెడ్డి,వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, డిప్యూటీ డీఎం హెచ్ ఓ నాగేంద్రబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ పి ఆర్డీ సంఘం చేర్యాల డివిజన్ నూతన కమిటీ ఎన్నిక

- NPRD రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 08 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక మైసమ్మ గుడి ఆవరణలో చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట. మండలాల వికలాంగుల సమావేశం దండ్ల రమేష్ అధ్యక్షతన జరగగా, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జాతీయ వికలాంగుల హక్కుల వేదిక (ఎన్ పి ఆర్ డి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య హాజరై మాట్లాడారు.అనంతరం అడివయ్య అధ్వర్యంలో జాతీయ వికలాంగుల హక్కుల వేదిక నూతన చేర్యాల డివిజన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా బండకింది అరుణ్ కుమార్ అధ్యక్షులుగా తుమ్మలపల్లి అనిల్ కార్యదర్శి బయ్యారపు ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా పర్వతం మల్లయ్య,సహాయ కార్యదర్శులు పుప్పాల నాగరాజు,తుమ్మలపల్లి అనిల్ కుమార్ కమిటీ సభ్యులు గా కర్రె రవి, ఆడెపు శ్రీనివాస్, మాచర్ల రాజు, బిల్లం భూమయ్య, నర్సింలు, దున్న రాజు,టీచర్ కనకయ్య, తదితరులు ఎన్నికైనారు. విహెచ్ పిఎస్ సీనియర్ నాయకులు మోటెం గణేష్ హాజరై సంఘీభావం తెలిపారు . అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ, ఎన్ పి ఆర్ డి సంఘంలో బాధ్యత లు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని , సాటి,తోటి వికలాంగుల కష్టసుఖాలలో పాలుపంచుకుంటామని,వృద్ధులకు, వికలాంగులకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని, అలాగే చేర్యాల డివిజన్ లో ఎన్పిఆర్డి సంఘాన్ని బలోపేతం చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విలాంగులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని,లేనిచో విలాంగులను ఏకం చేసి ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు పోరాటాలు, ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల వికలాంగులు పాల్గొన్నారు.

# బైక్ ను ఢీ కొట్టిన కారు..ఇద్దరు బీటెక్ స్టూడెంట్స్ మృతి



మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ ప్రతినిధి

ఆందోళనకు దిగిన కళాశాల విద్యార్థులు బైక్ ను, రోడ్డు పై నడిచి వెళ్తున్న వ్యక్తిని బలంగా ఢీ కొట్టిన కారు ప్రమాదంలో మహావీర్ ఇంజినీరింగ్ కాలేజీకి చెందిన ఇద్దరు విద్యార్థులతో పాటు..రోడ్డుపై నడిచివెళ్తున్న మరో యువకుడు కూడా మృతి హైదరాబాద్‌లోని సాగర్ రోడ్డు హస్తినాపురం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం.

# పైలట్ శిక్షణ విద్యార్థినిపై అత్యాచారం!

మేకార్తి దినపత్రిక,:ఏప్రిల్ 08 హైదరాబాద్



హైదరాబాద్ బేగంపేట లోని 'ఏవికన్స్ పైలెట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్'లో పైలెట్ కోర్సు అభ్యసిస్తున్న ఒక యువతిపై అదే సంస్థలో ఇన్‌స్ట్రక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న నసిముద్దీన్ లైంగిక దాడికి పాల్పడ్డాడు. జనవరి 2025 నుంచి శిక్షణ ఇస్తాననే సాకుతో ఆమెపై పలుమార్లు అత్యాచారం చేయడమే కాకుండా, ఆ దృశ్యాలను ఫోటోలు, వీడియోలు తీసి బ్లాక్‌మెయిల్‌కు దిగాడు. బాధితురాలు ధైర్యం చేసి బేగంపేట పోలీసులను ఆశ్రయించడంతో ఈ అరాచకం బయటపడింది. కేరళ రాష్ట్రానికి చెందిన నసిముద్దీన్‌కు దమ్మాయిగూడకు చెందిన మరో ఇన్‌స్ట్రక్టర్ సల్మాన్ కూడా సహకరించినట్లు బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది. ఈ సమాచారం అందుకున్న పోలీసులు తక్షణమే స్పందించి ప్రధాన నిందితుడు నసిముద్దీన్‌ను అదుపులోకి తీసుకున్నా రు. ఒకే సంస్థలో పనిచేస్తూ విద్యార్థినికి అండగా ఉండవలసిన వీరు క్రూరంగా వ్యవహరించి ఆమె జీవితంతో ఆడుకున్నారు. నరరూప రాక్షసులు.

# మాయ మాటలు చెప్పి బైక్ దొంగిలించన వ్యక్తి ని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించినట్లు ఒక ప్రకటనలో చందుర్తి ఎస్ఐ జె.రమేష్ గారు తెలిపారు



మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 08 చందుర్తి మండల రిపోర్టర్.

పూర్తి వివరాల ప్రకారం తేదీ 19.09.2025 రోజున మధ్యాహ్నా సమయంలో మల్యాల గ్రామానికి చెందిన పీసరి నాగరాజు ఇంటి వద్దకు గుర్తుతెలియని వ్యక్తి వచ్చి నేను నా భార్య పిల్లలతో బైక్ మీద వెళుతుండగా మధ్యలో పెట్రోల్ అయిపోయింది అని చెప్పి పెట్రోల్ తెచ్చుకున్నందుకు తన బైక్ ఇవ్వమని మాయ మాటలు చెప్పి అడగగా, అట్టి విషయం ని నమ్మిన పిసారి నాగరాజు తన యొక్క ఫ్యాషన్ ప్రో బైక్ (టీా 13 జుదీ 9283) ఇవ్వగా అట్టి వ్యక్తి బైకుని దొంగిలించుకొని వెళ్ళినాడని దరఖాస్తు మేరకు కేసు నమోదు చేయగా,దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాల ద్వారా నేరస్తుడిని గుర్తించి ఈ రోజున దొంగలించబడిన బైకుని పంచుల సమక్షంలో సీజ్ చేసి అట్టి నేరస్తుడైన రాథోడ్ కృష్ణ ఏ భూక్యా కృష్ణ రాథోడ్ ని అదుపులోకి తీసుకొని జ్యూడిషల్ రిమైండ్ కి పంపినట్లు మరియు ఇట్టి కేసు చేదన లో ఉత్తమ ప్రతిబా కనబరిచిన కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్, కాదాసు రవి వీణ సమీ లను ప్రత్యేకంగా అభినందించినట్లు ఒక ప్రకటనలో చందుర్తి ఎస్సై జె రమేష్ గారు తెలిపారు . అలాగే సి సి కెమెరా లను ఏర్పాటు చేసుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, నేర పరిశోధనలో వాటి యొక్క ప్రాముఖ్యత క్రియాశీలంగా ఉంటుందని సూచించారు. నేరస్థుని యొక్క పూర్తి వివరములు :- కృష్ణ రాథోడ్ ఏ భూక్యా కృష్ణ రాథోడ్ ం/శీ ప్రేమ్ సింగ్ రాథోడ్, కులం : లంబాడ, గ్రామం : బుగ్గరాం తండా, నేరడిగొండ మండలం, అదిలాబాద్ జిల్లా.

# విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ ఢ ప్రొఫెషనల్అసోసియేషన్ఆధ్వర్యంలో చలివేంద్రం



మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి.ఏప్రిల్ 08.

ఈరోజు గణేష్ నగర్ లోని రావిచెట్టుదగ్గర,విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ ఢ ప్రొఫెషనల్ అసోసియేషన్ వివో పిఏ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని 57వ డివిజన్ కార్పొరేటర్ కొలిపాక రమ్యశ్రీ శ్రీనివాస్ ప్రారంభించడం జరిగినది అనంతరం కొలిపాక రమ్యశ్రీ మాట్లాడుతూ ఎండాకాలంలో బాటసారులకు దాపార్తి తీర్చుడం చలివేంద్రాలను ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమమని అభినందించారు .ఈకార్యక్రమంలో వివో పి ఎ రాష్ట్ర కన్వీనర్ వేములవాడ ద్రోణ చారి జిల్లాఅధ్యక్షులుగద్దెసత్యనారాయణ , ప్రధాన కార్యదర్శి గాలిపల్లి శంకర్ఆర్థిక కార్యదర్శి యాస్వాద అంజయ్య , ఇతర కార్యవర్గ సభ్యులు, మరియు వివో పిఏ సభ్యులు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలి

**– జాగృతి నాయకుడు కూర సురేష్ పటేల్**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 8 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని లక్ష్మిపూర్ తండా. నాగంపేట దమ్మన్నపేట తో పాటు పలు గ్రామాలలో రైతులు కోత కోసి ధాన్యం 15 రోజులుగా ఆరబెట్టుకుంటున్నారు. ధాన్యం ఆరబెట్టుకుంటుకొన్న కళ్ళల్లో ధాన్యాన్ని జాగృతి నాయకులు కూర సురేష్ పటేల్. సందర్శించి రైతులతో మాట్లాడారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలతో పాటు లక్ష్మిపూర్ తండా . నాగంపేట దమ్మన్నపేట తో పాటు అనేక గ్రామాలలో రైతులు ముందస్తు సాగు చేసుకుని వరి కోతలు కోసి దాన్యమును కొనుగోలు కేంద్రాలలోకి తీసుకువచ్చి ధాన్యాన్ని ఆరబెట్టుకుంటున్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అకాల వర్షాలు కురిస్తే రైతులు తీవ్ర ఇబ్బందులు పడతారని జిల్లా మండల అధికారులు స్పందించి వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ పరిశీలనలో రైతులు. పాల్గొన్నారు

# పేదింటి మహిళల కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 8 గంభీరావుపేట మండల రిపోర్టర్



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చినటువంటి గృహప్రవేశాలు జరుగుతున్నాయి అందులో భాగంగా గంభీరావుపేట మండలం కొత్తపెల్లి గ్రామంలో సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్, గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ భాస్కర్, ఇంద్రమ్మ ఇళ్ల కమిటీ మెంబర్లు పెద్దూరు గణేష్, ఎలుక రాజు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహించారు, వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తుందని, అప్పుడు ఇందిరమ్మ ఇల్లు, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని ప్రతి ఒక్కరికి నిరుపేద కుటుంబాలకు ఇల్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తో పాటు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు గ్రామ శాఖ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఈనెల15 న రెండో విడత రైతు భరోసా నిధులు!



మేకార్తి దినపత్రిక:ఏప్రిల్ 08 ప్రతినిధి హైదరాబాద్

తెలంగాణలోని రైతాంగా నికి రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్ అందించింది, యాసంగి సీజన్ కు సంబం ధించి కొద్ది రోజులుగా ఎదురు చూస్తున్నా రైతు భరోసా రెండో విడత నిధు లు విడుదలకు రేవంత్ రెడ్డి,సర్కార్ ముహూర్తం ఖరారు చేసింది,పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా రెండో విడత తేదీలను ఫిక్స్ చేసింది. తొలి విడత నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసిన ప్రభుత్వం ఏప్రిల్ 15న రెండో విడత నిధు లను విడుదల చేసేందుకు సిద్ధమైంది. మొత్తం మూడు విడతల్లో ఏప్రిల్ నెలాఖరుతో రైతు భరోసా నిధుల జమ పూర్తి చేయనుంది తెలంగాణ సర్కార్,ప్రస్తుత యాసంగి సీజన్‌కు సంబంధించి రైతు భరోసా పథకం కింద ఇప్పటికే తొలి విడతగా ఎకరాకు 6,000 చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేసిన ప్రభుత్వం రెండో విడత ఆర్థిక సాయాన్ని అందించేందుకు రెడీ అయింది. ఏప్రిల్ 15 లోపు రెండో విడత డబ్బులను రైతుల అకౌంట్లలో జమ చేయనుం ది. ఐదు ఎకరాల వరకు భూమి ఉన్న రైతులందరికీ ఇది వర్తిస్తుందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. మొదటి విడతలో అందిన మొత్తాన్ని మినహాయించి, ఐదు ఎకరాల వరకు ఉన్న మిగిలిన విస్తీర్ణానికి సరి పడా బ్యాలెన్స్ మొత్తాన్ని ఈ విడతలో జమ చేస్తారు. అర్హులైన రైతులకు సకాలం లో చెల్లింపులు జరిగేలా చూసేందుకు, రెండవ విడత పంపిణీ కోసం దాదాపు 2,700 కోట్లను సమకూర్చుకోవాలని ఆర్థిక శాఖను ఆదేశించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 8 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి మరియు అల్యూమిని కోఆర్డినేటర్ జె శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ సమావేశంలో 25 మంది పూర్వ విద్యార్థులు పాల్గొని తన అనుభవాలను వివరించడం జరిగింది.ఈ సమావేశంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి గారు మాట్లాడుతూ కళాశాల లో అలుమని కీలక పాత్ర వహిస్తుందని, ప్రస్తుత విద్యార్థులకు అలుమని మార్గ నిర్దేశంగా ఉండాలని సూచించారు. అలుమని ప్రెసిడెంట్ దోసల శంకర్ మాట్లాడుతూ అప్పుడు తాము చదువుకున్నప్పటి వసతుల కంటే ప్రస్తుతం అన్నీ సౌకర్యాలు ఉన్నందున



సద్వినియోగపరచుకొని ఉన్నత ఉద్యోగాలు పొందాలని కోరాడు. పూర్వ విద్యార్థి సిహెచ్ రవి గారు మాట్లాడుతూ మేము చదువుకునే సమయంలో అధ్యాపకులు గాని, లైబ్రరీ గాని, ల్యాబ్స్ గాని లేనటువంటి పరిస్థితుల్లోనే మేము కష్టపడి చదివి ఈరోజు జూనియర్ కళాశాల అధ్యాపకునిగా పని చేసే స్థాయికి వచ్చానంటే ఈ కళాశాల యొక్క గొప్పతనమని తెలిపారు.ప్రస్తుతం బోటనీ అధ్యాపకుడిగా ప్రభుత్వ జూనియర్ కళాశాల గంభీరావుపేట లో పనిచేస్తున్నాడు.పూర్వ విద్యార్థి మరియు గర్ల్స్ హై స్కూల్ ఉపాధ్యాయుడు ఎ. బ్రహ్మాచారి గారు మాట్లాడుతూ సమయాన్ని సద్వినియోగం చేసుకొని, క్రమశిక్షణతోని పట్టుదల కలిగివుంటే ఏదైనా సాధించవచ్చునని తెలిపారు.ఈ సమావేశానికి హాజరైన అల్యూమిని సభ్యులందరు కలిసి జూలైలో పెద్ద ఎత్తున సమావేశం నిర్వహించుకుంటామని తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులందరు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**– ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సాంస్కృతిక సారధి బృందం**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 08 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్దిపేట జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాల్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ తెలంగాణ సాంస్కృతిక సారధి సంయుక్త ఆధ్వర్యంలో చేర్యాల మండలం వేచరేణి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం రోడ్డు భద్రత నియమాలు ప్రమాదాల నివారణకు ప్రజలను వాహనదారులను చైతన్య పరచగా ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పర్పాటకం వెంకటలక్ష్మి దుర్గారెడ్డి హాజరై మాట్లాడుతూ మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ తప్పకుండ వాడాలని సూచించారు, యువత గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడొద్దని విలువైన జీవితాలు ఆగం చేసుకోవద్దని కోరారు, తల్లిదండ్రులు వారి పిల్లలకు బాధ్యత నేర్పించాలని ప్రజలు మూఢనమ్మకాలను వీడాలని శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఏదైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 100 కు ఫోన్ చేయాలని ప్రజలను కోరారు,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నవీన్ కుమార్ మరియు వార్డు మెంబెర్స్,సారధి బృందం టీమ్ లీడర్ శ్యామ్



సుందర్,సారధి కవి గాయకులు పిన్నింటి రత్నం,సనువాల కనుకయ్య,పన్నీరు శ్రీనివాస్,గెంటే హరిప్రసాద్,ఎల్ల సిద్దులు,తండ బిక్షపతి,రాచపల్లి శైలజ తదితరులు ప్రజలకు అవగాహన కల్పించారు.

# మీ సేవ కేంద్రాల ద్వారా విద్యుత్ సేవలు ప్రజలకు సులభం: సిరిసిల్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ బి.బిక్షపతి

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 08 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లాలో విద్యుత్ సేవలను మరింత సులభతరం చేసి, పారదర్శకంగా అందించాలనే లక్ష్యంతో కొత్త విద్యుత్ కనెక్షన్ సహా పలు సేవలను ఇప్పుడు మీ సేవ కేంద్రాల ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు సిరిసిల్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి తెలిపారు.

బుధవారం సిరిసిల్ల పట్టణంలోని మీ సేవ కేంద్రాన్ని సందర్శించిన ఆయన, అక్కడ జరుగుతున్న దరఖాస్తుల నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వినియోగదారులు ఇకపై విద్యుత్ కార్యాలయాలకు తిరుగడం లేకుండా, అన్ని సేవలను ఒకే చోట సులభంగా పొందే విధంగా ఈ వ్యవస్థను రూపొందించామని పేర్కొన్నారు.ఇప్పటివరకు విద్యుత్ సంబంధిత సేవల కోసం వినియోగదారులు కార్యాలయాలకు వెళ్లాల్సి రావడం వల్ల సమయం, శ్రమ, వ్యయం పెరిగేవని, ఈ కొత్త విధానంతో ఆ ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయని ఆయన స్పష్టం చేశారు.



**మీ సేవ కేంద్రాల్లో అందుబాటులోనున్న ముఖ్య సేవలు:**

**కొత్త విద్యుత్ కనెక్షన్‌లు:**

గృహ, వాణిజ్య, వ్యవసాయ కనెక్షన్‌ల కోసం దరఖాస్తులను ఇప్పుడు మీ సేవ కేంద్రాల్లోనే స్వీకరించి, త్వరితగతిన మంజూరు చేస్తారు. ఒకే దరఖాస్తుతో అన్ని రకాల కనెక్షన్లు పొందే సౌకర్యం కల్పించబడింది. వినియోగదారు పేరు మార్పు: ఆస్తి బదిలీ వంటి సందర్భాల్లో కనెక్షన్ పేరు మార్పు కోసం అవసరమైన పత్రాలు సమర్పిస్తే, తక్కువ సమయంలో సేవ అందుబాటులో ఉంటుంది.

విద్యుత్ బిల్లుల చెల్లింపు: మీ సేవ కేంద్రాల్లో నగదు మరియు డిజిటల్ విధానాల్లో బిల్లులు చెల్లించే సౌకర్యం కల్పించబడింది. చెల్లింపు అనంతరం వెంటనే రసీదు అందజేస్తారు.

**ఇతర సేవలు:**

లోడ్ పెంపు / తగ్గింపు తాత్కాలిక విద్యుత్ కనెక్షన్‌లు బిల్లు సవరణ దరఖాస్తులు వినియోగదారుల సౌకర్యం దృష్ట్యా అన్ని సేవలను నిర్ణీత గడువులో పూర్తి చేస్తామని, ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా కొనసాగుతుందని, అవినీతి లేదా అనవసర ఆలస్యాలకు ఎలాంటి అవకాశం ఉండదని బిక్షపతి హామీ ఇచ్చారు. ప్రతి వినియోగదారుడికి సులభంగా, వేగంగా, పారదర్శకంగా విద్యుత్ సేవలు అందించడమే మా ప్రధాన లక్ష్యం. మీ సేవ కేంద్రాల ద్వారా ఈ సేవలు అందించడం వల్ల ప్రజలకు సమయం, డబ్బు రెండూ ఆదా అవుతాయి" అని సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి పేర్కొన్నారు

# హనుమాన్ హిందూ సమ్మేళనం కరపత్రం ఆవిష్కరణ

**– అధ్యక్షులు రాచర్ల రవిచంద్ర శర్మ**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 8 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటమండలం నాగంపేట గ్రామంలోని భక్త మార్కండేయ దేవాలయంలో హనుమాన్ హిందూ సమ్మేళనం కార్యక్రమం అధ్యక్షులు లిరాచర్ల రవిచంద్ర శర్మ ఆధ్వర్యంలో ఆహ్వాన కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 14న ఉదయం 10 గంటలకు గంభీరావుపేట మండలంలోని నాగంపేట గ్రామంలోని రెడ్డి సంఘం హాల్ లో నిర్వహించనున్న హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అందుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో గోరింటాల ఉపమండలం కు సంబంధించిన గ్రామాలు నాగంపేట, గోరింటాల, గజ సింగవరం, లింగాపూర్, మల్లుపల్లి, ,గ్రామాల హిందూ బంధువులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. ఈ సమ్మేళనంలో గోపూజ కార్యక్రమం సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చిన్నారులచే సాంస్కృతికలి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.హిందూ ఐక్యత కోసం ఏర్పాటుచేసిన ఇట్టి కార్యక్రమంలో హిందూ బంధువులందరూ ఇట్టి కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని వారు



కోరారు.కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో విరాట్ హిందూ కమిటీ అధ్యక్షులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రానికి కుక్కర్ అందజేత.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 08 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల పట్టణ కేంద్రంలోని ఐదవ వార్డు లోగల అంగన్వాడి సెంటర్ ను సందర్శించిన అంగన్వాడి చైర్పర్సన్ 12వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ షరీఫా బేగం ఖాజా ఆధ్వర్యంలో సందర్శించిన సందర్భంలో పిల్లలకు పౌష్టికాహారం మరియు గర్భిణీ స్త్రీలకు కోడిగుడ్లు పాలతో పాటు బలమైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పిల్లల ఎదుగుదలకు బలమైన ఆహారం తీసుకోవడం అత్యవసరమని ఈ సందర్భంగా వారు వివరించడం జరిగింది. అలాగే సెంటర్ కు శని గారి ప్రియాంక సంపత్ దంపతులు కుక్కర్ ను కౌన్సిలర్ షరీఫా బేగం కాజా చేతుల మీదుగా అంగన్వాడీ కేంద్రానికి బహుమతిగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ నెంబర్ ఎండి కాజా. అంగన్వాడి టీచర్ గుస్క బాలమణి తదితరులు పాల్గొన్నారు.



# అర్ధరాత్రి రోడ్లపై అనవసరంగా తిరుగుతూ,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు.

- అత్యవసర సమయంలో 112 కి కాల్ సమాచారం అందించండి.
- రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు తప్పక పాటించాలి.

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 08 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయి నగర్ లోని యువతకు, ప్రజలకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ..యువత బాధ్యతాయుతంగా ప్రవర్తించి సమాజంలో శాంతి భద్రతలను కాపాడేందుకు సహకరించాలని,పట్టణ పరిధిలో అర్ధరాత్రి సమయంలో రోడ్లపై అనవసరంగా సంచరిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాలనీల్లో అనుమానాస్పద వ్యక్తులు కనపడిన అత్యవసర సమయంలో డయల్ 112కు సమాచారం అందించాలని , కాలనీల్లో స్వీయారక్షణార్థం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.అలాగే రోడ్డు భద్రతను పాటిస్తూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా అనుసరించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని,ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలన్నారు.సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలన్నారు.గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా వంటి అంశాలపై ఎవరైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.

## గొడుగు నర్సయ్య కుటుంబన్ని పరామర్శించిన మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 08 ఇల్లంతకుంట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రనికి చెందిన మాజీ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గొడుగు లక్ష్మి నర్సయ్య కొద్దీ రోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్ & మానకొండూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్ అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి జరిగింది.వారి వెంట కుటుంబ సభ్యులు మాజీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గొడుగు తిరుపతి, గొడుగు హరీకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంతగిరి బాలపోచయ్య, ఎం ఆర్ పి ఎస్ నాయకులు గుండేటి రాజు, మైనార్టీ మండల అధ్యక్షులు జమాల్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్, యెల్లోజీ, కొట్టేపల్లి ఆనంద్,నాయకులు పాల్గొన్నారు.

## మాత శిశు పరిరక్షణ కార్యక్రమం పై రాలి

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 08 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి




జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆధ్వర్యంలో అంటే జనరల్ హాస్పిటల్ సిరిసిల్ల నుండి గాంధీ చౌక్ మాతా శిశు పరిరక్షణ అనే కార్యక్రమం పై ర్యాలీ నిర్వహించను అయినది ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సంపత్, డాక్టర్ అనిత, డాక్టర్ రామకృష్ణ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు 10 లక్షల బీమా

మేకార్తి దినపత్రిక:

- నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి ఖనగేష్:

టి జి ఎస్ ఆర్ టి సి ఉద్యోగులకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా టివి కబురు అందించింది తమ బ్యాంకు సాలరీ అకౌంట్ కలిగిన ఆర్టీసీ సిబ్బందికి సామాజిక భద్రతను మరింత పెంచుతూ వీళ్ళకి నిర్ణయం తీసుకుంది ఇప్పటివరకు కేవలం ప్రమాదవశాత్తు జరిగే మరణాలకు మాత్రమే వర్తిస్తున్నా సౌకర్యాన్ని ఇప్పుడు సహజ మరణాలకు కూడా రూపాయలు 10 లక్షల ఆర్థిక భరోసా యూనియన్ బ్యాంక్ శాలరీ అకౌంట్ ఉన్న ఉద్యోగి సహజంగా మరణించినన వారి కుటుంబానికి 10 లక్షలు ఉచిత బీమా సొమ్మును వారి కుటుంబానికి అందుతుంది ఏప్రిల్ 1: 2026నుండి ఈ నూతన నిబంధన అమలు లోకి వచ్చింది ఈ ఉచిత బీమా సౌకర్యం కోసం ఉద్యోగులు రూపాయి కూడా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు ఇది పూర్తిగా బ్యాంకే భరిస్తుంది అదనపు ప్రయోజనాలు గతంలో ఉన్న రూపాయలు కోటి ప్రమాద బీమా సౌకర్యం యధాతధంగా కొనసాగుతూనే ఈ సహజ మరణం బీమా అదనంగా చేర్చింది టీ జి ఎస్ ఆర్ టి సి సంస్థ విసి అండ్ ఎండి నాగిరెడ్డి గారు చేసిన ప్రత్యేక సూచనల మేరకు యూనియన్ బ్యాంక్ ఈ నిర్ణయం తీసుకుంది తద్వారా సంస్థలో పనిచేస్తున్న దాదాపు 38వేల ఉద్యోగుల కుటుంబాలకు గొప్ప ఆర్థిక భరోసా లభించనుంది

## ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన డిఎస్పీ





మే కార్తి దినపత్రిక ఏప్రిల్ 08 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

సిరిసిల్ల పట్టణ పరిధిలోని పాత బస్టాండ్ వద్ద మార్కండేయ ఫార్మసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డిఎస్పీ నాగేంద్రచారి ప్రారంభించారు. వేసవి కాలంలో ప్రయాణికులు, స్థానిక ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అని డిఎస్పీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా డిఎస్పీ నాగేంద్రచారి మాట్లాడుతూ, ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని, మరిన్ని సంస్థలు ముందుకు వచ్చి ప్రజలకు సహాయం చేయాలని సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఫార్మసీ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కూరగాయలు సాగు పెంచేందుకు ప్రత్యేక చర్యలు

- కలెక్టర్ గరిమ అగ్రవాల్
- రైతులకు విత్తనాల ప్యాకెట్లు పంపిణీ

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ -08 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



కూరగాయలు సాగు పెంచేందుకు రాష్ట్ర ఉద్యానవన శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. రాష్ట్ర ఉద్యానవన శాఖ ఆద్వర్యంలో రాష్ట్రంలో కూరగాయల సాగు కు ప్రోత్సాహం అందించేందుకు, కూరగాయల కొరత రాకుండా ఉండేందుకు రైతులకు ఉచితంగా విత్తనాల ప్యాకెట్లు పంపించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఉద్యానవన శాఖ నుంచి జిల్లాకు మొత్తం 1250 విత్తనాల ప్యాకెట్లు వచ్చాయని తెలిపారు. విత్తనాల ప్యాకెట్లు సద్వినియోగం చేసుకోవాలని రైతులకు పిలుపు నిచ్చారు. ఈ ప్యాకెట్ లో టమాట, బెండ, మిరప, తోట కూర, పాలకూర విత్తనాలు ఉంటాయని వెల్లడించారు. ఒక్కో ప్యాకెట్ 20 గుంటల భూమి విస్తీర్ణంనకు సరిపోతుందని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో ఉద్యానవన శాఖ జిల్లా అధికారి శరత్ బాబు, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, ఉద్యానవన శాఖ అధికారి గోవర్ధన్, పీఏసీఎస్ కూరగాయల వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

- ఆరోగ్య పరిస్థితిపై పర్యవేక్షణ కొనసాగించాలి
- కలెక్టర్ గరిమ అగ్రవాల్
- వైద్య ఆరోగ్యశాఖ సేవలపై సమీక్ష



మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ -08 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

గర్భిణులపై వైద్యులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, నిరంతరం వారి ఆరోగ్య పరిస్థితిపై పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మాతా, శిశు మరణాలు, తదితర అంశాలపై వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాలు సముదా యంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించగా, కలెక్టర్ హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువుల మరణాలు జిల్లాలో జరగకూడదని స్పష్టం చేశారు. ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డాక్టర్లు, ఆశ కార్యకర్తలు నిత్యం గర్భిణులతో మాట్లాడాలని వారి కుటుంబ ఆరోగ్య చరిత్ర ఇతర వివరాలు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ దవాఖానల్లోనే ఎక్కువ ప్రసవాలు అయ్యేలా వైద్యులు శ్రద్ధ పెట్టాలని, గర్భిణులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సమీక్ష సమావేశంలో జిల్లా వైద్యాధికారి రజిత, డిప్యూటీ డీఎంహెచ్ఓ నాగేంద్రబాబు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెల్గటూర్ మండలంలో కిషన్ రావుపెట్ గ్రామంలో పలు మృతుల కుటుంబాలకు పరామర్శ

మేకార్తి దినపత్రిక:







జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట్ గ్రామంలో ఇటీవల మృతిచెందిన అన్నమనేని ధర్మారావు మరియు కల్లు అంకయ్య మరియు గుమ్మడి వెంకటేష్ లా కుటుంబాలను మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , మాజీ ఎండపల్లి సింగిల్ విండో ఛైర్మెన్ మద్దుల గోపాల్ రెడ్డి పరామర్శించారు, కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోవడం చాలా బాధాకరం అని వారి కుటుంబాలకు అండగా ఉంటామని పేర్కొన్నారు , గుమ్మడి వెంకటేష్ కుటుంబ ఆర్థిక పరిస్థితుల గురించి తెలుసుకుని చలించి తక్షణమే 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమం లో మండలంలోని పలు గ్రామాల సర్పంచ్లు కిషన్ రావుపేట్ సర్పంచ్ కుమ్మరి సునీత వెంకటేష్ ,కందికట్ల అమృత రాజేష్ పడిధం లావణ్య మొగిలి , బెద్దల ప్రవీణ్ ,కోటిలింగాల ఆలయ ఛైర్మెన్ పూదరి రమేష్ ,నాయకులు మెరుగు నరేష్ గౌడ్ , నీలం శ్రీనివాస్ ,గూడ రాంరెడ్డి,ప్రదీప్ రెడ్డి , వినోద్ , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజలు పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలి

- రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల

మేకార్తి దినపత్రిక:



పాత పాల్వంచ 46వ డివిజన్ లో విస్తృతంగా పర్యటించిన కొత్వాల, కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి ప్రజలు తమ నివాస ప్రాంతాలను, పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలనీ రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుఅన్నారు. మంగళవారం పట్టణ పరిధిలోని పాత పాల్వంచ 46వ డివిజన్ గడియకట్టలో కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి తోకలిసి కొత్వాల విస్తృతంగా పర్యటించారు ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్ లలో అధికారులు మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. నివాస ప్రాంతాల్లో డ్రైన్లు, రోడ్లు నిర్మించాలని, మంచినీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ రాము, సిబ్బంది యూసుబ్, త్రిదేవ్, గడియకట్ట వాసులు దేశబోయిన వెంకటేశ్వర్లు, అగ్నిమండలం భాస్కర్, మసనం శరత్, కోసూరి కిరణ్, వంగా రమేష్, బూసి శ్రీను, యాటా నాని, బర్ల అన్వేష్, ధర్మరాజుల రమేష్, మెడికల్ నాని, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీలో పాల్గొన్న డి ఎం హెచ్ ఓ. డా. తుకారాం రాథోడ్

మేకార్తి దినపత్రిక:
బూర్గంపాడు :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజ పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలోని భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా బూర్గంపాడు మండలంలో నిర్వహించిన ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. తుకారాం రాథోడ్ సక్రియంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కేజీబీవీ బాలికల పాఠశాల ఆధ్వర్యంలో, పిహెచ్‌సీ ఎం.పి. బంజారా ఆరోగ్య సిబ్బందితో కలిసి నిర్వహించారు. ర్యాలీ కేజీబీవీ పాఠశాల ప్రాంగణం నుండి ప్రారంభమై బూర్గంపాడు బస్టాండ్ వరకు సాగింది. ఈ ర్యాలీలో విద్యార్థులు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని ఆరోగ్యం శ్రేయస్సుపై అవగాహన నినాదాలు చేశారు. అనంతరం పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేయగా, డీఎంఅండ్‌హెచ్‌ఓ డా. తుకారాం రాథోడ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆరోగ్య సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు.



ఆయన ఆరోగ్య అవగాహన యొక్క ప్రాముఖ్యతను వివరించి, ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య దినోత్సవ థీమ్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా. తుకారాం రాథోడ్ డీఎంఅండ్‌హెచ్‌ఓ. డా. నవీన్ మెడికల్ ఆఫీసర్, పిహెచ్‌సీ ఎం.పి. బంజారా, మోహన్ డీపీఎంఓ ఎం.పి. హెచ్. ఈ. ఓ రవి, ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తలు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. తదుపరి, డీఎంఅండ్‌హెచ్‌ఓ డా. తుకారాం రాథోడ్, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. ఎం. శ్రీధర్ తో కలిసి భద్రాచలం డై. డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో 7 ఉపకేంద్రాల ఆశా కార్యకర్తల కోసం నిర్వహించిన ఆశా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆశా కార్యకర్తల రికార్డులను పరిశీలించి, వారి పనితీరు సాధనలపై అభిప్రాయాలను సేకరించారు. ముఖ్యంగా క్రింది అంశాలపై సమీక్ష నిర్వహించారు. గర్భిణీ మహిళల నమోదుఅధిక ప్రమాద గర్భధారణల గుర్తింపు నిర్వహణ ప్రారంభ దశలో ఏ ఎన్ సీ నమోదు మెరుగుదల ఈ కార్యక్రమంలో డా. తుకారాం రాథోడ్ డీఎంఅండ్‌హెచ్‌ఓ, డా. ఎం. శ్రీధర్ డై. డీఎంఅండ్‌హెచ్‌ఓ, డా. శరత్ ఎం.ఓ, ఆర్బీఎస్కే), సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఎంఫిహెచ్‌ఏలు, ఎం.పి. హెచ్. ఈ. ఓ గోండి వెంకటేశ్వర్లు, ఆశా కార్యకర్తలు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.,

# బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ..

మేకార్తి దినపత్రిక:



కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలం తుజాల్‌పూర్ గ్రామంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన పార్టీ గ్రామ అధ్యక్షుడు బురెగారి స్వామి గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి పార్టీ ఎదిగింది అని తెలంగాణలో 40 లక్షల పార్టీ సభ్యత్వ నమోదు చేసి దేశంలోనే ముందంజలో ఉన్నామని , పార్టీకి కార్యకర్తలే వెన్నుముకని , యువత రాజకీయాల్లోకి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు మెంబర్ ఇటికల సూర్యం, దేవరాజు గౌడ్, మెట్టు రవీందర్, తలారి విజయ్, పులి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు కష్టాలు ఇంకెన్నాళ్ళు...

మేకార్తి దినపత్రిక:
కన్నులుండీ చూడలేని గుడ్డిబతుకులు మావి అంటూ ఆవేదన వ్యాఖ్య చేస్తున్న ఆదివాసి గిరిజనులు...ఆ గిరిజన గ్రామాలకు కరెంటు సప్లై ఇవ్వండి అంటూ ఎలక్ట్రిసిటీ ఏఈ కి వినతిపత్రం అందజేసిన స్థానిక సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరామ్ నాయక్..భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ, మోతెపట్టి నగర్ పంచాయతీలలో గల శ్రీరాంపురం పాయం ఎస్టీ కాలనీ మరియు చింతకుంట గ్రామాల ప్రజలు దశాబ్దాలుగా అక్కడ నివసిస్తున్నారు. అరకొర వసతులతో.. కనీస మౌలిక సదుపాయాలు లేకపోయినా తమ భవిష్యత్తు ఆ గ్రామాల్లోనే అనుకుని జీవనం సాగిస్తూ పలు మార్లు అధికారులకు, నాయకులకు వినతి పత్రాలు అందజేసినా ఫలితం లేకపోవడంతో నిరాశగా మిగిలిపోయారు. కరెంటులైను వేయటానికి ప్రయత్నించినప్పుడు ఫారెస్ట్ అధికారులు అడ్డుకున్నారని ఇప్పటికైనా మాకు న్యాయం చెయ్యండి అని ఐటిడిఎ పీవోకి సైతం వినతి పత్రాన్ని అందించినా ఫలితం శూన్యం కావటంతో..తానే భాధ్యతగా వ్యవహరిస్తూ ఆ ఆదివాసీ గిరిజన ప్రజల తరపున జిల్లాకలెక్టర్ కు కనీస మౌలిక వసతుల పై వినతి పత్రాన్ని అందించిన సారపాక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరామ్ నాయక్.. అలాగే బూర్గంపాడు కరెంట్ ఏఈ కి సైతం వినతి పత్రాన్ని అందించి తన ఔదార్యాన్ని చాటుకున్న సర్పంచ్..ఇకనైనా అధికారులు స్పందించి తమ





గ్రామాలకు కరెంటు సరఫరా అందించాలని ముక్త కంఠంతో వేసుకుంటున్న ఆ రెండు గ్రామాల గిరిజన ఆదివాసీలు...

# మండలంలో పలు కార్యక్రమాలను పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి..

మేకార్తి దినపత్రిక:
కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలం లో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ ఉపాధి హామీ ఫార్మేషన్ రోడ్డు యాడారం మరియు శివరాం రెడ్డి పల్లి లో ఇందిరమ్మ ఇల్లు, నూతనంగా





నిర్మించబోతున్న గ్రామపంచాయతీ భవనం జడ్పిహెచ్ఎస్ యాడారం పరిశీలించడం జరిగింది. బీబీపేట్ ప్రాథమిక హాస్పిటల్ లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా డాక్టర్ ఏఎన్ఎం ఆశా వర్కర్స్ కు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పూర్ణ చంద్రోదయ కుమార్, ఏపీవో రజిని, నారాయణరెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ అధికారులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట బ్రహ్మోత్సవాలు విజయవంతం.. సేవలందించిన వారికి కృతజ్ఞతలు

**- దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు**

మేకార్తి దినపత్రిక:
ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జరిగిన బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిశాయని దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు తెలిపారు. సుమారు 13 రోజుల పాటు కొనసాగిన ఈ ఉత్సవాల్లో భక్తులకు అన్ని విధాలుగా సహకరించిన ప్రతి శాఖకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జమ్మికుంట కాటన్ మిల్లర్లు, ఉడికించిన బియ్యం మిల్లర్లు, సాధారణ బియ్యం మిల్లర్లు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలు భక్తులకు ఎంతో ఉపయుక్తమయ్యాయని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ,



రహదారులు--భవనాల శాఖ, ఆరోగ్య శాఖ, రాష్ట్ర రవాణా సంస్థ, రెవెన్యూ శాఖ, 108 అంబులెన్స్ సేవలు, మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, 18 గ్రామాల పంచాయతీ సిబ్బంది, దేవస్థానం అధికారులు, అర్చకులు, సిబ్బంది, ముద్రిత మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సహకారం విశేషమని కొనియాడారు. ఉత్సవాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకున్న పోలీసు సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. వారికి శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గోలి కిరణ్, గోడిశాల పరమేష్, కారింగుల రాజేందర్, సింగిరెడ్డి గోపాల్, కురిమిండ్ల చిరంజీవి, ఎడ్ల కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లహుజి శక్తి సేన యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రం ను ప్రారంభించిన యువకులు..




మేకార్తి దినపత్రిక:
కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం లింబూర్ గ్రామంలోని ఎస్సీ కమిటీ హాల్ వద్ద లహుజి శక్తి సేన యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా లహుజి శక్తి సేన యూత్ యువకులు మాట్లాడుతూ. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున బస్సు కోసం వచ్చే ప్రయాణికులు,రోడ్డు వెంట వెళ్లే వివిధ గ్రామాల ప్రజల దాహం తీర్చుకునేందుకై చలివేంద్రం ప్రారంభించామని యువకులు తెలిపారు.

# అవార్డు గ్రహీతలు తమ విధులను ఉత్సాహంతో నిర్వహించాలి

**- ప్రపంచ ఆరోగ్య దినోత్సవంలో పాల్గొన్న కలెక్టర్**

మేకార్తి దినపత్రిక:
పాల్వంచ :పాల్వంచ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి వారికి సకాలంలో చికిత్స అందించాల్సిన అవసరం ఉందని సూచించారు. అలాగే ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించాలని తెలిపారు. అదేవిధంగా అవార్డు గ్రహీతలు తమ విధులను మరింత ఉత్సాహంతో




నిర్వహించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులను అందజేయడం జరిగింది. అంతేకాకుండా ఉన్నత విద్య కోసం వెళ్లుతున్న వైద్యాధికారులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రసాద్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ స్పందన, డాక్టర్ తేజశ్రీ, డాక్టర్ పుల్లారెడ్డి, డాక్టర్ మధువర్ణ, డాక్టర్ ప్రతాప్, డాక్టర్ దినేష్, డాక్టర్ రాకేష్, డాక్టర్ హరీష్, సూపర్వైజర్లు, ఆశా వర్కర్లు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నల్లమల టైగర్ రిజర్వ్ "గ్రే హార్న్ బిల్" అరుదైన జాతి పక్షుల సందడి

**- చెట్టు గుహల్లో గూడు కట్టే విధానంలో ప్రత్యేకతగా నిలిచిన పక్షి**

మేకార్తి దినపత్రిక:
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం నల్లమల టైగర్ రిజర్వ్ ప్రాంతంలో "గ్రే హార్న్ బిల్" అరుదైన జాతి పక్షుల సందడి పెరిగింది. అరుదైన జాతి పక్షులు ప్రత్యేకమైన వంకర



ముక్కుతో, గట్టిగా వినిపించే కేకలతో ఈ ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటున్నాయి. ఈ అరుదైన జాతి పక్షులు పండ్లు, చిన్న పురుగులను ఆహారంగా తీసుకునీ జీవనం కొనసాగిస్తుంటాయి. అదేవిధంగా ఈ అరుదైన జాతి పక్షులు అడవుల్లో విత్తనాల వ్యాప్తికి సహాయపడుతున్నాయి. ఈ జాతి పక్షి తాను ఉండడానికి చెట్టు గుహల్లో గూడు కట్టే విధానం ప్రత్యేకతగా నిలుస్తుంది. అటవీ సమతుల్యతకు ఈ అరుదైన జాతి పక్షులు కీలకమని ఫారెస్ట్ బీట్ అధికారి హనుమంతు నాయక్ తెలిపారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com